# ఆనంద భవన్

రచన :
'జొన్నలగడ్డ'

నా అప్త మిత్రుడైన డిటెక్టివ్ రాజారావును పనితొందరలో 15 రోజులదాకా చూడలేకపోవడం–రోజు కాని,కనీసంలో రెండురోజుల కొకసారి అయినా గాని కలుసుకొంటూ వుండే నాకు నిజంగా మనస్తాపం కలిగించింది. ఆ రోజు ఆదివారం. చూడవలసిన పేషెంట్లు ఒకరిద్దరికి మందులిచ్చి పంపివేసి, రాజారావు ఇంటికి వెళాను. ఆయన నన్ను చూడగానే' పంమిత్రమా ! నా మీద అలిగావా 15 రోజులనుంచీ కనబడకుండా పోయావు?' అన్నాడు.

'పని తొందరవల్ల అని చెప్పడానికీ, తీరిక అని చెప్పడానికీ వీల్లేని మధ్యస్థ, అగమ్య. సంధిగ్ధ స్థితులు పడి రాలేక పోయాననుకుంటాను.'

అలా అంటునే ఈజీచైరోలో కూలబడి,సిగరేట్ అంటించాను. మేమిద్దరం కబుర్లు ప్రారంభించామోలేదో ఎదురుగా ఒక వ్యక్తి మా దగ్గరకువచ్చి-'మీలో రాజారావు ఎవరు?' అని అడిగాడు.

'ఆయన' అన్నాను.

'ఇలా చూడవయ్యా! నువ్వు ఇతరుల గొడవల్లో జోక్యంపెట్టుకోకు తిరుపతివైపు రాక. నీ మంచికే చెబుతున్నాను. లేకపోతే నీ ప్రాణంమీది ఆశవదులుకో వలసి వుంటుంది.' అన్నాడతను.

40 ఏళ్లుంటాయి. మల్లయుద్ధ వీరునిలా కండరపుష్టి కలిగి వున్నాడు. కళ్లు ఎర్ర జీరలతో నిండి వున్నాయి. బుర్రమీసాలు ఆ ఆకృతిని మరింత భయంకరం చేస్తున్నాయి.

(తరువాయి 74వ పేజీలో)

నేషనల్ శాండల్
ఫేస్‌పౌడర్




అత్యుత్తమ వస్తువులతో తయారైనది, మనోహర పరిమళము నిస్తుంది. ఉముక మంట వుండవు. తేజస్సును హెచ్చించి చల్లదనాన్ని నవతను సమకూర్చుతుంది. ఆంధ్ర ప్రదేశ మంతటా ఏజంట్లు కావాలి.



కోరిన వారికి శాంపిల్ ప్యాకెట్ పంపిస్తాము.

ఎం. ఖాదర్ సాహెబ్ అండ్ సన్సు,
(మేనుఫాక్చరింగ్ పర్‌ఫ్యూమర్స్)
34-F. ఈస్ట్ చిత్తిరైస్ట్రీట్ : : మధురై (ద. ఇ)

(50 వ పేజీ తరువాయి.)

'ఏ బెదిరింపులు నాదగ్గరకాదు, నువ్వెవరివో నాకు తెలుసు. నీ పేరు కూడా రామూకదూ! చూళై లో వుంటావు. పెరంబూరులోని కుప్పుసామి గ్యాంగులో తిరుగుతూ వుంటావు. నీ మీద కేసు ఒకటి వుంది. నెల రోజుల క్రితం బి. సి. మిల్స్ దగ్గర తప్పత్రాగి నువ్వు, మరీ యిద్దరు పాలకారి రంగనాథన్‌ని కొట్టారు. ఆ దెబ్బలికి వాడు ఆస్పత్రిలో చనిపోయాడు. ఆ కేసులోని బాధ్యత ఎంతవరకు వుందో నేను తేలుస్తాను.' అన్నాడు నా మిత్రుడు రాజారావు.

అంతవరకు ఫర్‌ఫర్‌మంటూ నా స్నేహితుడి చెంప పగిలేట్టు గ్రుద్ధబోయే ధోరణిలో విరుచుకుపడ్డ సోడా రామూ ఉధృతం కొంచెం చల్లబడింది.

నాకు ఒళ్లమండి, టేబుల్‌ప్రక్కనే అలమారులోని రూళ్ల కర్రనందుకొన్నాను. అవసరమైతే తలమీద ఒకటి మోది బయటికి పంపడం మంచిదనుకొన్నాను.

'నాకు రంగనాధన్ మరణంతో ఏమీ సంబంధం లేదు.' అన్నాడు రాము.

'సోడాబాటిల్ ప్రయోగంలో నువ్వు నిపుణుడివి. నువ్వు సోడాబుడ్డితో కొట్టివుండకపోతే రంగనాదన్ తల


శ్రీ 'బాలసుబ్రమణ్యం'

B M F = పంపులు - మోటార్లు =

శ్రేష్టమైన లోహాలతో, పనితనంలో అనుభవంగల నిపుణులచే తయారు చేస్తున్నాము.

విశేషాంశాలు :-

* స్వల్ప విద్యుచ్ఛక్తితో అధికంగా మంచినీళ్లు.
* ఎక్కువకాలం మన్నికకు నమ్మకమైనవి.
* నిశ్శబ్దంగా పరుగు.
* శ్రేష్టమైన తయారి.
* ఖర్చులో తక్కువ.




— మా సామాను గ్యారంటి గలవి. —


B M F మోటారులనే ఉపయోగించి అధికమైన లాభం పొందండి.

తయారు చేయువారు:—

బాల సుబ్రమణ్య ఫౌండరీ

పటేల్‌రోడ్ — కోయంబత్తూరు.

టెలిగ్రాఫ్ అడ్రస్ : DOVETEX : ఫోన్ : 217




డౌటెక్స్ కంపెనీ

దుప్పట్లు, తువ్వాళ్లు వగైరా

ఉత్పత్తిదారులు, - ఎగుమతిదారులు,

చేనేత వస్త్రాలు, - నూలువ్యాపారులు.

*

డౌటెక్స్ కంపెని.,

మహల్ 2 వ వీధి.

మదురై. (S. I.)

పగిలివుండేదా! నిన్ను పంపినవాడు కుప్పుస్వామేనా? చెప్పు.' అన్నాడు రాజారావు.

'ఎవరైతేనేం? తిరపతివైపు పోక. నీమంచికే చెబుతున్నాను' అంటూ అక్కణ్ణుంచి చరచర మేడమెట్లు దిగి క్రిందకు చక్కాపోయాడు.

'సిల్లిఫెలో! వట్టి అట్టహాసంతప్పితే ఏమీ చెయ్యలేడు. పులిలా వచ్చాడు, పిల్లిలా వెళ్లాడు. తిరుపతి వీడి స్వంత పట్టణంలా మాట్లాడుతున్నాడు. వీడి బెదిరింపుకు కారణం మీకు చెబుతా'నంటూ రాజారావు టేబుల్ చొరుగులోంచి ఒక కవరుతీసి యిచ్చాడు. ఆ కవరులోని వుత్తరంలో ఇలా వుంది :

శ్రీ రాజారావుగారికి-

మావారిని మీరు బాగా ఎరుగుదురనుకొంటాను. కొన్నిరోజులుగా యిక్కడ విచిత్ర సంఘటనలు కొన్ని జరుగుతున్నాయి, మీ సలహాను, సహాయాన్ని అర్థిస్తున్నాను. రేపు యిక్కడకు ఒకసారి రాగోరుతాను.

ఇట్లు,

మిసెస్ సావిత్రీ ఆనందరావు,

బ్రాహ్మణవీధి-తిరుపతి.

'ఇది ఉదయం పోస్టులో వచ్చింది. మీకు అర్జెంటు పని ఏమైనా వుందా? తీరికిగావుంటే సరదాగా కారులో పోయి ఏడుకొండలవాడి దివ్యక్షేత్రం దర్శించివద్దాం రండి' అన్నాడు రాజారావు.

'సరే నన్నాను. వెంటనే రాజారావు షెడ్‌నుంచి తాను కొత్తగాకొన్న డాడ్జి కారు తీశాడు. సరిగా 12-30 అయ్యేసరికి తిరుపతి చేరుకొన్నాం, శ్రీమతి సావిత్రిఆనందరావు గారి యింటికి వెళ్లాం.

50 ఏళ్ల వితంతు వామె. బాగా చదువుకున్నది. భర్తతోపాటు విదేశాలలో పర్యటించివచ్చిన విదుషిమణి. పెక్కు సంక్షేమ కార్యకలాపాల్లో పాల్గొంటూవుంటుంది కూడా.


ఆమె నన్ను రాజారావును ఆప్యాయనంగా ఆహ్వానించింది. కాఫి ఇచ్చింది.

'మీ ఆనందరావుగారిని బాగా ఎరుగుదును. ఈ భవనం గృహప్రవేశానికి నేను వచ్చాను, మీకు జ్ఞాపకం వుందో లేదో గాని. ఇంతకూ మీరు వ్రాసిన విచిత్ర సంఘటనల తరహా ఏమిటి?' అని అడిగాడు రాజారావు.

'అదా! వారంరోజులక్రితం మద్రాసునుంచి ఒకతను

వచ్చాడు. తనపేరు నారాయణన్ అని చెప్పాడు. ఆయన గారుతో హౌస్ అండ్ ఎస్టేట్ నన్నాడు. తన క్లయింట్లలో ఒకరికి ఈ ఇల్లు కొనుక్కోవాలని వుందని-అమ్మదలిస్తే-డబ్బు కొంచెం ఎక్కువైనా లెక్కచెయ్యడని చెప్పాడు. మా అన్నయ్య బెంగుళూరులో వున్నాడు. అక్కడకు వచ్చివుండమని చాల రోజులుగా కోరుతున్నాడు. పోనీ పోదామా అని అప్పుడప్పుడు అనుకొంటున్నానేమో-15 తేదికి అమ్ముతానన్నాను-సరేనన్నాడు. మరునాటి ఉదయంవచ్చి 'ఈ ఇంటిలోని కర్ర, గంప, కొయ్యలు, బల్లలు, మంచాలుకూడా కావాలి, అమ్ముతారా?' అన్నాడు నాకు నవ్వువచ్చింది.

'అమ్ముతాను, పదయిదువేలిస్తే అన్నీ యిచ్చేస్తాను' అన్నాడు. 'ఖాయం. ఇక మాట తిరుగులేదు, మా ప్లీడరి చేత క్రయ దస్తావేజుకు అగ్రిమెంటు పుట్టిద్దాం' అన్నాడు. ఇక గంటలోనో, రెండు గంటల్లోనో అగ్రిమెంటు రాయించితెచ్చి-సంతకంచేస్తే బజానాక్రింద పదివేలు ముందిచ్చి-వచ్చేవారంలో రిజిస్టర్ చేయించేద్దామన్నాడు. నేను మా ప్లీడరికి ఆపత్రం చూపించి, సంతకం పెడతానన్నాను. ప్లీడర్ రామ్మూర్తిగారికి కబురంపాను. దీల్లో ప్రమాదం వుందన్నాడాయన. ఈ అగ్రిమెంటుప్రకారం ఇంట్లోని నా స్వంత వస్తువులు-బట్టలు, నగలుకూడా తీసుకువెళ్లకుండా వాళ్లు ఆపుచెయ్యగలరని హెచ్చరించారు. ఆసాయంత్రం ఆఏజంటూ తిరిగిరాగానే ఆమాట అడిగాను. నగలు, గుడ్డలు తీసుకువెళ్లనిస్తాం. కాని సామానంతా మా తనిఖీకి లోబడాలి. బేరం ఇల్లూ, కర్ర గంప యావత్తుకిని అన్నాడు. నాకిష్టం లేదన్నాను....'


జీకో....
మోటారులు
From: 1 H. P.. 2 H. P. 3· H. P.. 5. H. P. 7.5 H.P. 10. H. P. 12. 5 H. P. 15. HP.
అన్నియూ 1440 రెవిల్యూషన్స్ కలది. నిమిషానికి 2880, 960, 720, చుట్టును. ఈ విధముగా మేము తయారు చేస్తాము.
పంపు సెట్టులు : - 2" నుంచి 4" వరకు.
మోటారులు: - 1 H. P. నుంచి 15. H P. వరకు.
అన్నియూ రెండు సంవత్సరములు గ్యారంటీ.
తయారు చేయువారు
THE GENERAL ENGINEERING CO.,
PATEL ROAD, COIMBATORE
P. B. No. 257 (S. INDIA) Phone No. 1011

రాజారావు ఆమెను ఆగమని సంజ్ఞచేసి మెల్లగా ఆ గది తలుపులు బారుగా తెరిచాడు. అక్కడ నిలబడి వింటున్న దాసిమనిషి చెయ్యిపట్టుకు లాక్కువచ్చి-'మన కబుర్లు రహస్యంగా వినవలసినపని ఏంవచ్చిందో అడగండి' అన్నాడు.

ఆమె రాజారావు చెయ్యి వదిలించుకొని-'ఏం సరస మయ్యా అది. ఆడదాన్ని చెయ్యిపట్టుకొంటావు నీకు మంచి మర్యాదా లేదు' అని ఆమె ఎదురుతిరిగింది.

'ఏమే లక్ష్మీ! అక్కడ నిలబడవలసిన పనేం వచ్చింది?' అంది సావిత్రీదేవి.

'నాయిష్టం. నీకు నాపని నచ్చకపోతే నా జీతం డబ్బులు పడెయ్, పోతాను' అంది లక్ష్మి.

'పో! నీ జీతం యిప్పుడు యిచ్చేదిలేదు.'

'పోనీలే, ఆ డబ్బులు నువ్వే అట్టేపెట్టుకో' అంటూ విసురుగా వెళ్లిపోయింది పనిమనిషి లక్ష్మి.

'మీరు నాకు ఉత్తరం వ్రాసిన సంగతి ఎవరికైనా చెప్పారా?' అని అడిగాడు రాజారావు.

'ఎవరికి చెప్పలేదే.'

'ఉత్తరం ఎవరిచేత పోస్టుచేయించారు.'

'లక్ష్మి పోస్టులో వేసింది.'

'అయితే ఈ కుట్రలో లక్ష్మికూడా చేరింది. నిన్న మీరు పోస్టులో వేయించారు. ఆసంగతి వెంటనే కుప్పుసామి గాంగ్‌కు తెలియజేసిందన్నమాట. సోడా రామూ అనే రౌడి నేటి ఉదయం మీ ఉత్తరం అందిన రెండు గంటలకువచ్చి-నన్ను బెదిరించి వెళ్లాడు' అన్నాడు రాజారావు.

ఇంతలోనే అతని దృష్టి గోడనున్న ఫోటోగ్రాఫ్‌మీద పడ్డది. ఆ ఫోటో ఎవరిదండి అన్నాడు.

'మా అబ్బాయి రాఘవరావుది. బొంబాయిలో ఆర్మీ ఉద్యోగంచేస్తూ ఆర్నెల్లక్రితం మద్రాసుకు బదిలీఅయి వచ్చాడు. ఆ బదిలీయే వాడి జీవితం నాశనంచేసింది. మద్రాసు రాగానే ఒకసారి వచ్చాడు. ఆతర్వాత ఏమైందో-చిక్కి శల్యమైపోయాడు. ఆకస్మాత్తుగా జబ్బు చేసింది. క్రిందటినెలలో చనిపోయాడు' అంది సావిత్రీదేవి రుద్ధకంఠంతో.

'రాఘవరావు మీ అబ్బాయా? నేను రెండుసార్లు క్లబ్బులో చూశాను. అతనికి చావేమిటి కర్మంకాకపోతే. ఏదైనా మనోవ్యధగాని....' అన్నాడు రాజారావు.

'అదంతా చాలా పెద్దగాధ. ఎవరో రాక్షస వాడి జీవితాన్ని దగ్ధంచేసింది. సినిమా తారలు. వాణ్ణి రౌడీలచే కొట్టించిందటకూడా. వాడి సంగతి తలుచుకొంటే గుండె తరుక్కుపోతుందండి' అంది ఆమె.

'సరే, ఒక్కమాట. ఇన్నాళ్లూ ఈ ఇంటిని అమ్ముతారా అని మిమ్మల్ని ఎవరూ అడగలేదు. వారంరోజుల క్రితం ఎవరో నారాయణన్ అన్నవాడువచ్చి అడిగాడు. వాడి అడ్రసైనా యివ్వలేదు. ఇల్లా, ఇంట్లోవున్న సామానుఅంతా కావాలన్నాడు. అంటే, ఈ ఇంట్లో అమూల్యమైనది-మీకు తెలియనిది. ఈ ఇల్లు కొనదలచినవాళ్లకి తెలిసినది మీదగ్గరవుండాలి. మీదగ్గర అటువంటి నిధినిక్షేపాలు ఏమైనావున్నాయా?' అని ప్రశ్నించాడు రాజారావు.

'లేవు' అన్నదామె.

'మీ ఇంటికి ఏమైనా కొత్త వస్తుసామగ్రి వచ్చిందా?'

'లేదు.'

'సరే. నేను తిరిగి రేపు వస్తాను - మీరు ఒక్కరేన ఈ ఇంట్లో వుంటా?'

'అవును.'

'అయితే ఎవరినైనా సాయంగా పడుకోపెట్టుకోండి. లేదా పోలీస్ ఇన్‌స్పెక్టర్‌ను కోరితే ఒక కాన్‌స్టబుల్ని రాత్రి ఇంటివెలుపల కాపలా వుంచతారు.'అని లేచాడు. ఆగదిలోంచి బయటకు వస్తూ-హాలులో ఒక మూలవున్న రెండు పెద్ద సూట్‌కేసు చూశాడు రాజారావు - దానిమీద 'లెఫ్టినెంట్ ఏ. ఎస్. రాఘవరావు, బొంబాయి' అని లేబిల్స్ వున్నాయి.

'ఇది మీ అబ్బాయివా!' అన్నాడు రాజారావు.

'అవును.'

'వాటిలో ఏమైనా ముఖ్యమైన వస్తువులున్నాయేమో చూశారా!'

'లేదు. వాటిలో గుడ్డలు, పుస్తకాలు, జోళ్లు, ఒక నెల జీతం వున్నాయి.'

'అలా కాదు. అన్నీ పరిశీలించండి. అవి మీరు పడుకునే గదిలో పెట్టించండి. రాత్రి పోలీసును పిలిపించి కాపలా పెట్టుకోండి. నేను రేపు సాయంత్రానికి వస్తాను. లేదా మీ ప్లీడర్‌గారినే ఎవరినైనా మనిషిని కాపలాకు పంపమనండి.' అన్నాడు రాజారావు.

ఆమె సరేనంది. మేము బయటకు వచ్చాము. కారు ఆ వీధిదాటేసరికి మళుపులో రౌడి సోడా రాము తూము మీద కూర్చున్నాడు. రాజారావు కారు ఆపి-రామును పిలిచాడు.

'ఇప్పుడు నాకు నీ తత్వం బోధపడింది. అనంద భవన్‌లో కాపరంవున్న సావిత్రీదేవి నా రక్షణలో వుంది. ఇక్కడ ఏమైనా చిక్కు తెచ్చావా, ఏడేళ్లు జైల్లో కూచుంటావు. కబర్దార్', అని హెచ్చరించాడు.

'లేదు బాబయ్యా! నా చెల్లెల్ని చూడ్డానికి వచ్చాను.' అన్నాడు రాము.


ఇద్దరం మద్రాసు చేరుకున్నాం. నేను ఇంటికి వెళ్ళిపోతూ-రేపుకూడా నేను రావడం అవసరమైతే వస్తానన్నాను.

మరునాడు పదిగంటలకి రాజారావు తనకారులోవచ్చి-'డాక్టర్ సాబ్! అనుకున్నంత జరిగింది. రాత్రి ఆనంద భవన్‌లో దొంగలు పడ్డారట. ఇదిగో సావిత్రీదేవిగారి ప్లీడర్ రామ్మూర్తిగారిచ్చిన టెలిగ్రాం అని చూపించాడు.

వెంటనే కారులో తిరువతి వెళ్ళాము.

'నాదే పొరపాటు. ప్లీడర్‌గారు మనిషిని పంపుతానన్నా వద్దన్నాను. ఇది దాసీ లక్ష్మిపనే. సందేహం లేదు. ఇంటి ఆనూపాను వాళ్ళకి చెప్పివుంటుంది. రాత్రి 23 దొంగలు చొరబడ్డారు. మీరుచెప్పినట్లే మా బాబు సూట్‌కేసులో మేడమీదికి తీసుకుపోయా, నా మంచం క్రింద అట్టే పెట్టుకున్నాను. ఆ దొంగ మంచంక్రింది సూట్‌కేసునేతీసి, అందులోవి అన్నీ క్రిందపడవేస్తున్నాడు.

(సశేషం)



SEENU & CO., 28.K. TANDAVARAYA GRAMANI ST. MADRAS-21.
GRAMS: "ORCAS" (ESTD 1946) PHONE 55357.
BRANCH: SINGAPORE-8 (CEYLON) AGENTS: N.C.M. STORES 82, MAIN ST. COLOMBO-11.
(ADVT. PERMITTED UNDER G.O.MS. NO 1121. HEALTH.)

Edited and Published by A, N, Raghavachar, No, 32, Krishnappa Naik Tank St., Madras-1
Printed by V, Kuppnsawmy Chetty, Bharathmata Press, No, 39, Anderson St,, Madras-1

# ఆనంద భవన్

రచన :
'జొన్నలగడ్డ'

(గత సంచిక తరువాయి)

నాకు పెట్టె లోపలికి తోస్తున్న సవ్వడికి మెలకువవచ్చింది. వాడిచేతిలో ఏదో వుంది. దాన్ని లాక్కోబోయాను. వాడు నన్ను త్రోసివేసి పరుగెత్తాడు. నవల నాకు దొరికిన కాగితం యిది.' అని ఒక కాగితం యిచ్చింది.

'ఆది ఒక నవల వ్రాత ప్రతిలా వుంది. రాజారావు నేను దానిని చదివాం. అందులో వున్నదిది.'

ఆమె అతిలోక లావణ్యరాశి, అనన్య సామాన్య రూపరేఖా విలాసవిరాజిత, ఆమెనవ్వు వెన్నెలవెలుగు. ఆమె మాట అమృతపు సోన. అయితే పరమ పవిత్ర మైన ప్రణయాన్ని ప్రకాశమానంచేసే ఆ కళ్ళ మరుగున-ప్రేమానురాగాంబుధి వర్షించే ఆమె హృదయాంతరాళంలో - కాలకూటవిషం వుంది. దెబ్బలకు నా శరీరం హీనమైపోయింది. కాని అంతకంటె నా హృదయానికి తగిలిన గాయమే అనంత వ్యధను కలిగిస్తూ వుంది. అమె అకృత్యానికి-ఆమె ప్రదర్శించిన క్రౌర్యానికి భీషణ ప్రతిహింస తీసుకొంటాను.... తీసుకొంటున్నాను.

ఆ కాగితంమీద 14 వ పేజీ అనే అంకె వుంది.

'చూశారా! ఇది వ్రాతప్రతిలోని ఒక పేజీ. బహుశా దీనికోసమే ఈ చోరీ జగిరివుంటుంది.' డాక్టర్ గారూ రండి. సావిత్రీదేవిగారూ! ఇక మీకేప్రమాదము సంభవించదు. రేపు ఉదయంవచ్చి మీకు అన్నిసంగతులూ వివరిస్తాను' అన్నాడు రాజారావు.

ఇద్దరమూ మద్రాసు చేరుకున్నాం. 'మనం ఇప్పుడే ఈ సంగతి తేల్చివేద్దాంరండి' అని కారును తిన్నగా హోటల్ డ్రీమ్‌లాండ్‌కు పోనిచ్చాడు. అక్కడ రిసెప్షన్ క్లర్కుతో మాట్లాడాడు. మేడమీద 3 వ నెంబర్ గది తలుపు తట్టాడు.

'తలుపు తెరిచిన ఆమెను చూసి నేను నిశ్చేష్టుణ్ణయినాను. అంత అందమైన యువతిని నే నెన్నడూ నా జీవితంలో చూసివుండలేదు.

'ఎవరికోసం?' అన్నదామె. ఆ కంఠస్వరంలో ఎంత మార్దవం?

'మీతో మాట్లాడాలి. సినీతార చంద్రబాల మీరేకదూ!' అంటూ రాజారావు ఆ గదిలో ప్రవేశించాడు. నేను వెనకాలే నడిచాను.

'ఏమైనాకాని మీరుచేసినపని మంచిదికాదు' అన్నాడు రాజారావు.

'ఏపని?' అన్నదామె.

'కెప్టన్ రాఘవరావు తల్లి, సావిత్రీదేవిగారింట్లో దొంగతనానికి రౌడీలను నియమించడం, మీకు అంతకంటె సులభమైనమార్గం ఆమె నడిగితేనే ఆ వ్రాతప్రతి మీకు లభించివుండేది.'

'అయితే డిటెక్టివ్ రాజారావుగారు మీరేనా' అన్నదామె.

'అవును. మీరు నియమించిన రౌడీలు మిమ్మల్నే బెదిరించి అల్లరి పెట్టగలరు? ఆవ్రాతప్రతి ఏమైంది' అన్నాడు రాజారావు.

'తగలబెట్టాను. అదిగో నుసి' అని చూపించింది. ఒకనిమిషం ఆగి ఆమె ఇలా అంది—

'రాజారావుగారూ! నేను చేయించినపని ఒకవిధంగా తప్పేకావచ్చు. కాని మార్గాంతరం లేనపుడేమి చెయ్యను? నేను రాజారావును ప్రేమించినమాట నిజం. కాని అతడు నా సినిమాలో అభినయానికి స్వస్తిచెప్పి పెళ్ళాడమని వేధించసాగాడు. పెళ్ళిచేసుకొంటే ఆ సంపాదన అంతా చట్టుబండలై పోదూ. ఇతనికి జీతం నెలకి ఆరువందల యాభై. నా సంపాదన ఫిలింకు 20 వేల రూపాయలు. పైగా నా యింటికి ఏ ప్రొడ్యూసరూ రాకూడదంటాడు. నేను తన భార్యనై పోయినట్లే - అదుపాజ్ఞల్లో పెట్టబోయాడు. నాకు ఒళ్ళుమండింది. మద్రాసులో ఒక కంపెనీ నన్ను బుక్ చేసింది. ఇక్కడకు వచ్చాను. బ్రతిమాలాను. నచ్చచెప్పాను. వినలేదు. నా జీవితాన్ని అతడు మొండిపట్టుదలతో నాశనం చెయ్యడానికే తల

పెట్టాడనుకొన్నాను. హోటల్ దగ్గరకు రావద్దన్నాను. చివరకు ఒళ్ళుమండిబడితి బాజాచేయించాను. అప్పుడతను మామధ్య నడిచిన ప్రేమగాధ అంతా ఒకపుస్తకం క్రింద రాశాడు. పేరుపెట్టకపోయినా అది చదివినవాళ్ళందరకు నేను అని సులభంగా తెలిసిపోతూంది, ఇది రెండు కాపీలు వ్రాశానన్నాడు. ఒకటి పబ్లిషర్‌కిస్తానన్నాడు. ఒకటి నాకు పంపాడు. నాకు పంపింది చదివి దగ్ధం చేయ్యకపోతే నా పరువు ప్రతిష్ఠలు మంటకలుస్తాయను కొన్నాను, అందుకే అతని సామాను సహా ఆ ఇల్లు కొనివేయడానికి బేరంపెట్టాను. ఆమె ముందు అంగీకరించి ఆ తర్వాత నిరాకరించింది. దాంతో కుప్పుస్వామి ద్వారా దొంగతనానికి ప్రేరేపించిన, లక్ష్మి అతనిభార్యే, ఆమెద్వారా అన్నివివరాలు తెలుసుకున్నాం. ప్రయత్నించాను. ప్రయత్నం ఫలించింది.' అంది చంద్రబాల.

'మీరు చేయించినదానికి మీమీద కేసుపెట్టగలను, పోలీసులు ఆ రౌడీల నిద్దరిని పట్టుకొంటారు. ఒక పని చెయ్యండి. ఆ ఇల్లు, సామాను ఇరవైవేలు యిచ్చి కొనడానికి మీరు సిద్ధపడ్డారుకదా! మీమీద రాఘవరావు వ్రాసిన కథ వ్రాతప్రతి మీకుదొరికింది. మీరు కొట్టించిన దెబ్బలకా రాఘవరావు చనిపోయాడు. ఆ ఇల్లు కొనకపోయినా ఆ ఇరవైవేలు అతని తల్లి సావిత్రిదేవిగారికి పరిహారంగా చెల్లించండి' అన్నాడు రాజారావు.

చంద్రబాల అందుకు వెంటనే అంగీకరించింది. ఇరవై వేల రూపాయలు రొఖ్ఖం తెచ్చి రాజారావు చేతిలో పెట్టింది,

'ఇది ఆమెకు అందజేయండి' అని రాజారావు ఆ డబ్బు నాచేతి కిచ్చాడు,

'మేము వెడుతున్నాం కాని రెండు వైపులా పదునున్న కత్తులతో చెలగాటం ఆడకండి. చేతులు తెగగలవు' అని హెచ్చరించాడు రాజారావు.

